ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 19.09.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 20వ రోజ్‌గార్ మేళాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు వివిధ ప్రభుత్వ శాఖలలో కొత్తగా నియమితులైన యువతకు 51 వేలకు పైగా నియామక పత్రాలను పంపిణీ చేస్తారు.

2. విమానయాన రంగంలో భారత్ ప్రపంచ స్థాయిలో అగ్రగామిగా నిలుస్తుందని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

3. గ్లోబల్ సెమీకండక్టర్ పరిశ్రమలో భారత్ ఒక నమ్మకమైన భాగస్వామిగా ఎదుగుతోందని ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

4. ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక, కేరళం, ఈశాన్య రాష్ట్రాలలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది.

-----------------------

**PM ROZGAR MELA**

20వ రోజ్‌గార్ మేళాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలలో కొత్తగా నియమితులైన యువతకు 51 వేలకు పైగా నియామక పత్రాలను దృశ్యమాధ్యమం ద్వారా పంపిణీ చేస్తారు. ఈ సందర్భంగా నరేంద్ర మోదీ సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ రోజ్‌గార్ మేళా దేశవ్యాప్తంగా 45 ప్రాంతాలలో నిర్వహించనున్నారు. కొత్తగా నియమితులైన అభ్యర్థులు రెవెన్యూ శాఖ, రైల్వే మంత్రిత్వ శాఖ, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల శాఖ, రక్షణ మంత్రిత్వ శాఖ

తదితర మంత్రిత్వ శాఖలు, విభాగాలలో చేరనున్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, దేశ అభివృద్ధి ప్రయాణంలో వారి భాగస్వామ్యాన్ని పెంచడంపై ప్రభుత్వం నిరంతరం దృష్టి సారిస్తోందనడానికి రోజ్‌గార్ మేళా ఒక నిదర్శనం. 20వ రోజ్‌గార్ మేళాతో, వివిధ శాఖలు, ప్రభుత్వ సంస్థలలో మొత్తం సుమారు 12 లక్షల 75 వేల మంది యువత నియామక పత్రాలు అందుకున్నారు.

**NSD**

---------------------------

## PM ENVIRONMENT CONFERENCE

పర్యావరణం, వాతావరణ గతిశీలత భవిష్యత్తు పై జరిగే అంతర్జాతీయ సదస్సును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఉదయం న్యూఢిల్లీలో ప్రారంభిస్తారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సును జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ నిర్వహిస్తోంది. ఈ సదస్సులో పర్యావరణ నిపుణులు, సుప్రీంకోర్టు, హైకోర్టుల న్యాయమూర్తులు, జిల్లా కోర్టు న్యాయమూర్తులు పాల్గొంటారు. వివిధ మంత్రిత్వ శాఖల కార్యదర్శులు, ఉన్నత ప్రభుత్వ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. రాష్ట్ర న్యాయ అకాడమీలు, రాష్ట్ర న్యాయ సేవా సంస్థలు, రాష్ట్ర నిపుణుల మదింపు కమిటీలు, రాష్ట్ర పర్యావరణ ప్రభావ మదింపు సంస్థలు, రాష్ట్ర చిత్తడి నేలల సంస్థల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరవుతారు. అలాగే 17 దేశాల నుంచి ప్రముఖ న్యాయమూర్తులు, న్యాయ ప్రతినిధులు కూడా ఈ సదస్సులో పాల్గొంటారు. ఈ సదస్సు న్యాయపరమైన విధానాలు, శాస్త్రీయ పరిజ్ఞానం, పర్యావరణ పరిపాలన పద్ధతులు, సంస్థాగత అనుభవాలను పరస్పరం పంచుకునేందుకు ఒక వేదికను అందిస్తుంది.

**NSD**

---------------------------

## REV HAL AIRCRAFT - RAJNATH

ప్రభుత్వ రంగ విమానయాన తయారీ సంస్థ, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ నిన్న బెంగళూరులో రెండు తేలికపాటి యుద్ధ విమానాలు, తేజస్ ఫైనల్ ఆపరేషనల్ క్లియరెన్స్ పొందిన రెండు సీట్ల శిక్షణా విమానాలను భారత వైమానిక దళానికి అప్పగించింది. ఈ కార్యక్రమానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్

నాయుడు హాజరయ్యారు. HAL తొలి HTT-40 ప్రాథమిక శిక్షణా విమానాన్ని కూడా భారత వైమానిక దళానికి అందించింది. రక్షణ మంత్రి ఈ విమానానికి 'అంకుర్' అని నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో రక్షణ మంత్రి మాట్లాడుతూ... విమానయాన సాంకేతికతలో మరింత స్వయం సమృద్ధిని సాధించాలని పిలుపునిచ్చారు. ఈ రంగంలో భారత్ ప్రపంచ స్థాయిలో అగ్రగామిగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రక్షణ, పౌర విమానయాన సాంకేతికతలను స్వదేశీకరించడానికి హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ చేస్తున్న ప్రయత్నాలను మంత్రి అభినందించారు.

**S/B – RANJNADJ SINGH**

**NSD**

---------------------------

**SITHARAMAN FINANCE CONFERENCE**

వికసిత్ భారత్ దిశగా భారతదేశ ప్రయాణానికి నిధులు సమకూర్చడం అనే అంశంపై న్యూఢిల్లీలో  జరుగుతున్న సదస్సుకు నిన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ హాజరయ్యారు. ఈ సదస్సులో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఆర్థిక మంత్రులు, ఆర్థిక కార్యదర్శులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సు, కేంద్ర రాష్ట్రాల మధ్య విధానపరమైన పరస్పర సహకారంపై దృష్టి సారిస్తుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ సామాజిక మాధ్యమ పోస్టులో తెలిపింది. ఇది వికసిత్ భారత్ దిశగా దేశ అభివృద్ధి ప్రయాణంలో ఎదురయ్యే ఆర్థిక సవాళ్లు, విధాన ప్రాధాన్యతలపై చర్చించేందుకు, విద్యాపరమైన పటిష్టతను, పెంచేందుకు తోడ్పడుతుందని పేర్కొంది.. ఈ సదస్సుకు అస్సాం, ఢిల్లీ, గోవా, కేరళం, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. అరుణాచల్ ప్రదేశ్, బిహార్, ఒడిశా రాష్ట్రాల ఉప ముఖ్యమంత్రులు కూడా పాల్గొన్నారు.

**NSD**

---------------------------

**JAISHANKAR NEPAL PM**

విదేశాంగ మంత్రి డాక్టర్ S జైశంకర్ నిన్న న్యూఢిల్లీలో నేపాల్ ఆర్థిక మంత్రి స్వర్ణిమ్ వాగ్లేతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆర్థిక, ఇంధన, కనెక్టివిటీ రంగాలలో సమగ్ర

సహకారాన్ని బలోపేతం చేసే మార్గాలపై చర్చించారు. నేపాల్ లో ఇటీవల సంభవించిన ఆకస్మిక వరదల్లో జరిగిన ప్రాణ, ఆస్తి నష్టం పట్ల డాక్టర్ జైశంకర్ సంతాపం వ్యక్తం చేశారు.

**NSD**

---------------------------

**VAISHNAW-SEMICON 2.0**

గ్లోబల్ సెమీకండక్టర్ పరిశ్రమలో భారత్ ఒక నమ్మకమైన భాగస్వామిగా ఎదుగుతోందని ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన సెమీక్యాన్ ఇండియా 2026 ఫైర్‌సైడ్ చాట్‌లో పాల్గొన్న వైష్ణవ్, మేధో సంపత్తిని కాపాడటం నుండి భారతదేశంలో ఎండ్-టు-ఎండ్ ఉత్పత్తులను డిజైన్ చేసేందుకు గ్లోబల్ కంపెనీలను ప్రోత్సహించడం వరకు సెమీకండక్టర్ పరిశ్రమలో నమ్మక అత్యంత కీలకమైనదని అన్నారు. పదేళ్ల కాలంలో 85 వేల మంది సెమీకండక్టర్ డిజైన్ ఇంజనీర్లకు శిక్షణ ఇవ్వాలని భారత్ లక్ష్యంగా పెట్టుకోగా, కేవలం నాలుగు సంవత్సరాలలోనే 70 వేల మందికి శిక్షణ పూర్తి చేసినట్లు వైష్ణవ్ తెలిపారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు ఇప్పుడు చిప్‌లను డిజైన్ చేసి టేప్ అవుట్ చేస్తున్నారని మంత్రి చెప్పారు. దాదాపు 400 ఇంజనీరింగ్ కళాశాలలకు పరిశ్రమ-స్థాయి ఎలక్ట్రానిక్ డిజైన్ ఆటోమేషన్ టూల్స్ అందుబాటులో ఉన్నాయి. 'ఇండియా సెమీకండక్టర్ మిషన్ 2.0 చిప్ డిజైన్, ముడి పదార్థాలు,  ఫ్యాబ్రికేషన్, అసెంబ్లీ టెస్టింగ్, మార్కింగ్ ప్యాకేజింగ్, పరిశోధన అభివృద్ధి స్టోరేజులు అనే ఆరు కీలక రంగాలపై దృష్టి సారిస్తుందని ఆయన చెప్పారు. ఈ సెమీకండక్టర్ రంగం ద్వారా లక్షకు పైగా ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

**NSD**

---------------------------

**GOYAL CANADA MINISTER**

భారత్-కెనడా సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందంపై చర్చలను ముందుకు తీసుకెళ్లేందుకు వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ నిన్న న్యూఢిల్లీలో కెనడా అంతర్జాతీయ వాణిజ్య శాఖ మంత్రి మణిందర్ సిద్ధూతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో, చర్చలను వేగవంతం చేసి, వీలైనంత త్వరగా ఒప్పందాన్ని ముగించేందుకు తాము కట్టుబడి ఉన్నామని

ఇరుపక్షాలు పునరుద్ధాటించాయి. CEPA ఒప్పందం వస్తు, సేవల వాణిజ్యం, పెట్టుబడులు, ఇతర ఆర్థిక సహకార రంగాలలో కొత్త అవకాశాలను సృష్టిస్తుందని భావిస్తున్నారు. CEPA ఒప్పందాన్ని త్వరగా ముగించడం ద్వారా ద్వైపాక్షిక వాణిజ్యాన్ని గణనీయంగా పెంచాలనే ఉమ్మడి లక్ష్యాన్ని సాధించవచ్చని, భారత్-కెనడా ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయవచ్చని పీయూష్ గోయల్ సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు.

**NSD**

**---------------------------**

**INDIA FIRST CLIMATE SURVEY**

ప్రపంచ వ్యాపార వాతావరణ సర్వే 2026 సంచికలో భారత్ మొదటి స్థానంలో నిలిచిందని, దేశంలోని స్వీడిష్ వాణిజ్య మండలి తాజా నివేదిక వెల్లడించింది. నలభైకి పైగా ప్రపంచ మార్కెట్లలో వ్యాపార వాతావరణం పరంగా భారత్ మొదటి స్థానంలో నిలిచిందని పేర్కొంది. ఈ సమాచారాన్ని వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ సామాజిక మాధ్యమ పోస్టులో పంచుకున్నారు. ప్రపంచ అస్థిరతల నేపథ్యంలో స్థిరత్వం, వృద్ధి, వ్యాపార సౌలభ్యం విషయంలో మన దేశ వ్యాపార వాతావరణం ఒక ఉన్నత ప్రమాణాన్ని నిర్దేశిస్తోందని మంత్రి అన్నారు.

**NSD**

**---------------------------**

**IMD WEATHER**

ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక, కేరళం, మాహే, అండమాన్ నికోబార్ దీవులు, ఈశాన్య రాష్ట్రాలలో ఈరోజు  భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. బీహార్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్ ప్రాంతాలలో ఈరోజు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. తెలంగాణ, జార్ఖండ్, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, లక్షద్వీప్ ప్రాంతాలలో ఈరోజు ఇలాంటి పరిస్థితులే నెలకొంటాయని తెలిపింది.

**NSD**

**---------------------------**

**JPC-FCRA**

విదేశీ విరాళాల క్రమబద్ధీకరణ సవరణ బిల్లు 2026కు సంబంధించిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ మొదటి సమావేశం నిన్న న్యూఢిల్లీలో జరిగింది. లోక్‌సభ ఎంపీ సంజయ్ జైస్వాల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో, బిల్లులోని నిబంధనలపై హోం మంత్రిత్వ శాఖ ప్రతినిధులు కమిటీకి వివరాలు అందించారు. సమావేశం అనంతరం కమిటీ ఛైర్మన్ సంజయ్ జైస్వాల్ మీడియాతో మాట్లాడుతూ ఈ సమావేశం సంతోషకరమైన వాతావరణంలో జరిగిందని, సభ్యులు పలు అంశాలపై ప్రశ్నలు అడిగారని తెలిపారు.

**NSD**

**--------------------------**

**SWATI EP-I 18.09.2026**

**PM-ROZGAR MELA**

Prime Minister Narendra Modi will distribute more than 51 thousand appointment letters to newly-recruited youth in various government departments and organisations at the 20th Rozgar Mela tomorrow through video conferencing. Mr Modi will also address the gathering on the occasion.

This Rozgar Mela will be held at 45 locations across the country. The newly appointed candidates will be joining various Ministries and Departments of the Government of India including Department of Revenue, Ministry of Railways, Ministry of Home Affairs, Ministry of Health and Family Welfare, Department of Financial Services, Ministry of Defence among others.

Rozgar Mela reflects the Government’s continued focus on creating employment opportunities for the youth and ensuring their greater participation in the country’s development journey.

With the 20th Rozgar Mela, a total of about 12 lakh 75 thousand youth will have received appointment letters in various Departments and Government Organisations. <><><>

**ANUPAM/1529**

**SJ MP-I**
**19.09.2026**

**PM-ENVIRONMENT CONFERENCE**

Prime Minister Narendra Modi will inaugurate the International Conference on "The Future of Environment and Climate Dynamics today in New Delhi. The two-day conference is being organised by the National Green Tribunal. It will bring together environmental experts, judges of the Supreme Court and High Courts, and District Court judges. Secretaries of various ministries and senior government officials will also participate in the event. Representatives from State Judicial Academies, State Legal Services Authorities, State Expert Appraisal Committees, State Environment Impact Assessment Authorities and State Wetland Authorities will attend the conference. It will also bring together eminent judges and judicial representatives from 17 countries.

The Conference will provide a platform to exchange judicial approaches, scientific knowledge, environmental governance practices and institutional experiences. Participants will discuss key environmental and climate challenges. These include gaps in policy formulation, implementation and enforcement. The conference will also explore ways to strengthen environmental governance and institutional cooperation.
<><><>

**CB/ANUPAM/0436/HRS**

**SJ** **MP-I**

**19.09.2026**

**GOYAL-CANADA MINISTER**

Commerce and Industry Minister Piyush Goyal held a meeting with Canada's Minister of International Trade, Maninder Sidhu, to discuss advancing negotiations on the India-Canada Comprehensive Economic Partnership Agreement, or CEPA. During the meeting in New Delhi yesterday both sides reaffirmed their commitment to expediting the negotiations and concluding the agreement at the earliest. The CEPA is expected to create new opportunities in trade in goods and services, investment and other areas of economic cooperation. In a social media post, Mr. Goyal expressed confidence that an early conclusion of the CEPA would help realise the shared vision of significantly increasing bilateral trade and further deepen the India-Canada economic partnership for mutual benefit. <><><>

**SAMARTH/SUPARNA/0457/ HRS**

**SWATI** **NP-I**

**18.09.2026**

**SITHARAMAN-FINANCE CONFERENCE**

Union Minister for Finance Nirmala Sitharaman today attended the inaugural session of the conference of State Finance Ministers and Finance Secretaries of States and Union Territories with Legislature on "Financing India's Journey towards Viksit Bharat", in New Delhi, today. Ministry of Finance in a social media post said that the two-day Conference focuses on the policy complementarities between the Centre and the States. It brings together academic rigour and practical policy to deliberate on financing challenges and policy priorities for India's development journey to Viksit Bharat. Chief Ministers of States including Assam, Delhi, Goa, Keralam and Jammu and Kashmir attended the conference. Besides, Deputy Chief Ministers of Arunachal Pradesh, Bihar and Odisha were also present.
<><><>

**ANAND/2107 HRS**

**SWATI:HC** **EP-I**
**18.09.2026**

**REV HAL AIRCRAFT-RAJNATH**

The Public Sector Aviation Manufacturer, Hindustan Aeronautics Limited (HAL) today handed over Light Combat Aircraft, Tejas Final Operational Clearance Twin Seater Trainers and HTT 40 Basic Trainer Aircraft to the Indian Air Force in Bengaluru today. **Defence Minister Rajnath Singh and Civil Aviation Minister K. Rammohan Naidu attended the handing over ceremony**. HAL handed over two Light Combat Aircraft, Tejas Final Operational Clearance Twin Seater Trainer aircraft to Indian Air Force. It also handed over four Dhruv Next Generation helicopters to Pawan Hans Limited, a public sector undertaking. HAL also **delivered** the first HTT-40 basic trainer aircraft to the Indian Air Force. The Defence Minister named the aircraft 'Ankur'.

**Speaking at the event, Defence Minister Rajnath Singh called for greater self-reliance in aerospace technology. He expressed confidence that India will emerge as a global player in the sector. Mr. Singh appreciated Hindustan Aeronautics Limited's efforts to indigenise defence and civil aviation technologies. However, he**

**said delays in project deliveries remain a matter of concern. He noted that delays increase costs, make technologies outdated and may force the country to depend on imports. The Defence Minister called upon young engineers and designers to take up the challenge of developing future technologies and helping India secure a leading position globally. He also said the public and private sectors should work as partners, rather than competitors. Mr. Singh said India's defence production and exports have grown significantly. He highlighted ongoing work on the AMCA fifth-generation fighter aircraft, LCA Mark II and aircraft engines as part of efforts to make the country self-reliant.**

**In his address, Civil Aviation Minister K. Rammohan Naidu said the Make in India and Innovate in India initiatives are creating a strong manufacturing ecosystem. He said this progress has helped India advance in areas such as semiconductors and move towards capabilities ranging from chips to ships. Mr. Naidu welcomed HAL's entry into the civil aviation sector. He said the Dhruv Next Generation helicopter could support offshore operations and improve connectivity under the UDAN scheme. He also said the production of aircraft such as SARAS, HANSA and Dornier would strengthen India's civil aviation capabilities.**

Chief of the Air Staff Air Chief Marshal A.P. Singh, HAL Chairman and Managing Director K. Ravi, and senior officials from certification agencies were also present at the event.

The government had placed an order for 16 LCA fighter aircraft and four twin-seater aircraft in FOC configuration in 2010. HAL plans to deliver 29 MK1A twin-seater LCA aircraft to the Indian Air Force by 2033-34. The induction of Dhruv Next Generation helicopters marks their entry into the civil aviation sector. It is India's first indigenously produced civil helicopter to meet AS-4 requirements. This makes it suitable for civilian roles, including offshore operations.

The HTT-40 expands to Hindustan Turbo Trainer 40 is an indigenously designed and developed basic trainer aircraft. It features a modern cockpit and avionics suite. HAL has a contract to supply 70 HTT-40 aircraft to the Defence Ministry. <><><>

**SUDHINDRA/ BENGALURU/ MAIL/1959**

**SWATI EP-I 18.09.2026**

**EVE IMD WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Andhra Pradesh, Rajasthan, Karnataka, Kerala, Mahe, Andaman and Nicobar Islands and parts of North East India tomorrow. The Weather Agency said that conditions are becoming favourable for withdrawal of Southwest Monsoon from some parts of West Rajasthan from tomorrow.

The Met Department predicted thunderstorms accompanied by lightning and gusty winds over Bihar, Gangetic West Bengal, Odisha, Tamil Nadu, Puducherry, and Karaikal tomorrow. Similar conditions are expected over Jharkhand, Konkan, Goa, Madhya Maharashtra, Telangana, Gujarat, Madhya Pradesh, and Lakshadweep during the next two days.

For Delhi, IMD has forecast a partly cloudy sky tomorrow. According to the Met Department, the maximum temperature in Delhi will be around 34 to 36 degrees Celsius while the minimum temperature will hover around 22 to 24 degrees Celsius tomorrow. <><><>

**SAMARTH/SUPARNA/1938 HRS**

**SJ::CR MP-I 19.09.2026**

**JPC-FCRA**

The first meeting of the Joint Parliamentary Committee on the Foreign Contribution (Regulation) Amendment Bill, 2026, was held in New Delhi yesterday. Chaired by Lok Sabha MP Sanjay Jaiswal, the Committee was briefed by representatives of the Ministry of Home Affairs on the provisions of the Bill. Talking to the media, Committee Chairman Sanjay Jaiswal said the meeting was held in a cordial atmosphere and members raised several questions.

**(BYTE: SANJAY JAISWAL)**

The Committee comprises 21 members from the Lok Sabha, nominated by the Speaker, and 10 members from the Rajya Sabha. Both Houses of Parliament, on 12th August, gave their nod to referring the Foreign Contribution (Regulation) Amendment Bill, 2026, to the Joint Parliamentary Committee for further scrutiny. The Bill seeks to amend the Foreign Contribution (Regulation) Act, 2010, with the objective of making the use

of foreign contributions more transparent and accountable.

**CB/ANAND/0510**

**SJ MP-I 19.09.2026**

**INDIA FIRST-CLIMATE SURVEY**

India has been ranked first in business climate among forty plus global markets in the latest Business Climate Survey 2026 by the Swedish Chamber of Commerce in India. Commerce and Industry Minister Piyush Goyal shared this information in a social media post. He said India's business climate is setting the gold standard for stability, growth and ease of doing business amid global turbulence. The Global Business Climate Survey 2026 edition presents insights from 41 markets, offering a broad view of Swedish companies' perspectives of doing business abroad. The survey aims to provide a framework for comparing economic performance, outlook, and operating conditions over time in key Swedish export markets. It highlights the challenges companies face and identifies opportunities for Swedish companies considering entry into new markets or expansion in existing ones.

**SAMARTH/ANUPAM/0502/ HRS**

**SWATI EP-I 18.09.2026**

**JAISHANKAR-NEPAL FM**

External Affairs Minister Dr S Jaishankar met Nepalese Finance Minister Swarnim Wagle in New Delhi and discussed ways to strengthen overall cooperation, especially in economic, energy and connectivity domains. Dr Jaishankar also offered condolences on the destruction of lives and property in the recent flash floods in the neighbouring nation.

**RISHU/SUPARNA/1929 HRS**